www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 31 డిసెంబర్ 2023
5
చిత్తూరు



టిడిపి మ్యానిఫెస్టోలో అంగన్‌వాడీ అంశం

- కుప్పంలో చంద్రబాబు ఉద్ఘాటన
- అన్న క్యాంటీన్ ప్రారంభం
- గొర్రెల పెంపకదారులకు రూ.10లక్షల బీమా
- గ్రానైట్ పరిశ్రమ అభివృద్ధి కోసం ప్రత్యేక పార్క్



కుప్పంలో అన్న క్యాంటీన్‌లో అన్నదానం చేస్తున్న చంద్రబాబునాయుడు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

'మీ డిమాండ్లు న్యాయ సమ్మతమని, టిడిపి మ్యానిఫెస్టోలో అంగన్‌వాడీల అంశం చేరుస్తాం' అని టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు భరోసా ఇచ్చారు. 20 రోజులుగా ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం ఆందోళనకరమన్నారు. కుప్పం సిడిపిఒ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీలను శనివారం కలిసి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'అంగన్‌వాడీలది న్యాయమైన పోరాటం.. మీకు అండగా ఉంటాం.. న్యాయమైన కోర్కెల కోసం పోరాడతాం.. జగన్ ప్రభుత్వం అత్యంత దుర్మారంగా వ్యవహరిస్తోంది.. ఆవేదనకు గురై కొందరు మృతిచెందారు. అధైర్యపడకండి.. మీ పోరాటం విజయవంతమవుతోంది.. రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీల పోరాటానికి టిడిపి అండగా ఉంటుంది' అని అన్నారు. అంగన్‌వాడీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీలు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అంగన్‌వాడీల పట్ల దుర్మార్గంగా వ్యవహరిస్తోందని, న్యాయమైన కోర్కెల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పాటు అంగన్‌వాడీల పోరాటాన్ని తక్కువ చేసి చూస్తోందన్నారు. కుప్పం ప్రాజెక్టులో ఓ సూపర్‌వైజర్ అంగన్‌వాడీలను వేధింపులకు గురిచేస్తోందని, సమ్మెలో ఉన్న 80 మంది అంగన్‌వాడీలకు షోకాజ్‌నోటీసులు జారీ చేసిందన్నారు. చంద్రబాబు స్పందిస్తూ ప్రభుత్వం ట్రస్టీగా వ్యవహరించి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని, అలాకాకుండా పోరాటాలను అణచివేసేలా ప్రవర్తించడం జగన్ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంతో పాటు, వేధింపులకు గురిచేస్తున్న అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. మిమ్మల్ని ఉద్యోగం నుంచి తొలగిస్తే తమ ప్రభుత్వం వచ్చిన తరువాత తిరిగి తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు లలిత, కస్తూరి, సరళ, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

కుప్పంలో అన్న క్యాంటీన్‌ను ప్రారంభించిన చంద్రబాబు

కుప్పంలో నియోజకవర్గంలో మూడోరోజు చంద్రబాబు పర్యటన కొనసాగింది. ఈ సందర్భంగా ఆర్అండ్ బీ అతిథి గృహం నుంచి బస్టాండ్ కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ ప్రారంభించి స్వయంగా భోజనం వడ్డించారు. భారీగా తరలివచ్చిన ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ప్రజల ఉత్సాహం చూస్తుంటే వైపిసిని గద్దె దించడానికి సిద్ధంగా ఉన్నారని అనిపిస్తోందని అన్నారు. గతంలో ఎన్నడూ లేని ఉత్సాహాన్ని చూస్తున్నా అని అన్నారు. రాబోయే రోజుల్లో కుప్పం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని, గ్రానైట్ పరిశ్రమ అభివృద్ధి కోసం ప్రత్యేక పార్క్ ఏర్పాటు చేస్తానని తెలిపారు. కురబవర్గంతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐటి రంగంలో కురబ వర్గానికి చెందిన వారు చాలా మంది స్థిరపడ్డారని, వారు ఆర్థికంగా పైకి తీసుకొచ్చే బాధ్యత మాదని అన్నారు. అలాగే గొర్రెల కాపరలు ప్రమాదవశాత్తు చనిపోతే రూ.10లక్షలు బీమా ఇస్తామన్నారు. ఎప్పుడూ మన మూలాలను మరచిపోకూడదని తెలిపారు. వైసిపి నాయకుల ఆలయ భూమను కూడా కబ్జా చేస్తున్నారని విమర్శించారు.

శనివారం ఉదయం ఆర్అండ్‌బి అతిథి గృహం వద్ద అర్జీలు స్వీకరించారు, పిఈఎస్ వైద్యకళాశాల సమీపంలో కనకదాస విగ్రహాన్ని ఆవిష్కరించి ప్రజలతో మమేకమయ్యారు. భోజన విరామం తరువాత కుప్పం బస్టాండ్ సమీపంలోని అన్న క్యాంటీన్ ప్రారంభించారు. అనంతరం కొత్తపేటలోని శ్రీప్రసన్న పెద్దపల్లి గంగమ్మ ఆలయంలో పూజలు చేసి, మసాదులో ప్రార్థనలు చేసి మైనార్టీలతో ముఖాముఖి మాట్లాడారు. మల్లానూరులో బహిరంగ సభ అనంతరం బస్టాండు మీదుగా రోడ్డు మార్గంలో బెంగళూరు పయనమయ్యారు.

కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మె


చిత్తూరు సిడిపిఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న అంగన్వాడీలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమ్మె చేస్తున్న అంగన్వాడీలు శనివారం జిల్లా వ్యాప్తంగా సమ్మెను కొనసాగించారు. చిత్తూరు, కుప్పం, శాంతిపురం, వికోట, పుంగనూరు, బంగారుపాళ్యం, పలమనేరు, కార్వేటినగరం, నగరితో పాటు జిల్లాలోని 11 ప్రాజెక్టుల పరిధిలో అంగన్వాడీలు, సహాయకులు సమ్మెను కొనసాగించారు. ప్రభత్వతీరును నిరశిస్తూ నినాదాలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలపై సానుకూలంగా స్పందించి పరిష్కరించేంత వరకు సమ్మెను కొనసాగిస్తామని అంగన్వడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లలిత, షకీల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పాదయాత్ర సందర్భంగా అప్పటి ప్రతిపక్ష నేతల జగన్‌మోహ్మన్‌రెడ్డి అంగన్వాడీల జీతాలు పక్క రాష్ట్రలతో సమానంగా జీతాలు పెంచుతామని హామీ ఇచ్చి తీరా గెలిచిన తరువాత అంగన్వాడీల జీతాల విషయం అడిగే బడ్జెట్‌కు లింకు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. ఐదేళ్ళ తరువాత జీతాలు పెంచమని కోరితే తమ సమ్మెను విచ్ఛినం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని జీతాలు పెంపు, గ్రాట్యూటీ అమలు చేసేంతవరకు సమ్మె కొనాసాగుతుందని స్పష్టం చేశారు. ఈనెల 3వ తేదీ జిల్లా కలెక్టరేట్ ఎదుట వేలాది మంది అంగన్వాడీలతో ముట్టడికి పూనుకుంటామన్నారు. అప్పటీ ప్రభుత్వం స్పదించకుంటే ఛలో విజయవాడకు పిలుపునిస్తామన్నారు. ప్రభుత్వం ఎంత నిర్భందించాలని ప్రయత్నించినా అంగన్వాడీలు వీరోచితంగా సమ్మెను కొనసాగిస్తున్నారని రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో సమ్మెలో ఉన్న అంగన్వాడీలు, సహాయకులు మృతువాత పడ్డారని వీరికి మట్టిఖర్చులు కూడా ఇచ్చేందుకు ప్రభుత్వం సుముఖత చూపకపోడం చూస్తే అంగన్వాడీల పట్ల ప్రభుత్వం ఎంత దుర్మార్గంగా ఉందో తెలుస్తోంది.

అంగన్వాడీల పోరాటానికి చంద్రబాబు మద్దతు

సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సమ్మె చేస్తున్న అంగన్వాడీల పోరాటానికి కుప్పం పర్యటనలో ఉన్న చంద్రబాబు నాయుడు కుప్పం సీడీపీవో కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న అంగన్వాడీలను కలుసుకున్నారు. మీది న్యాయమైన పోరాటం మీ పోరాటానికి మేము మద్దతుగా ఉంటాం. మీ న్యాయమైన కోరికలను టిడిపి మ్యానిపెస్టోలో చేరుస్తామన్నారు. జగన్ ప్రభుత్వం అంగన్వాడీల పట్ల దుర్మార్గంగా వ్యయహరిస్తోందని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అంగన్వాడీలను వేధింపులకు గురి చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకుటామన్నారు. అధైర్య పడకండి విజయం మీదే అంటూ అంగన్వాడీలకు ధైర్యం చెప్పారు.

సమస్యలు పరిష్కరించండి

అంబేదర్కర్ విగ్రహం ఎదుట ఎస్ఎస్ఎ ఉద్యోగుల ధర్నా


అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: సమస్యలు పరిష్కరించానలి కోరుతూ సమ్మె చేస్తున్న సమగ్రశిక్షా అభియాన్ ఉద్యోగులు శనివారం జిల్లా కలెక్టరేట్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం ఎదుట మానవహారం నిర్వహించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ తీరును నిరశిస్తూ నినాదాలు చేశారు. తమ న్యాయమైన కోరికల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వ్యవహరిస్తోందని ఎస్ఎస్ఎ ఉద్యోగుల సంఘం జేఏసి నాయకులు శ్రీనివాస యాదవ్, లోకనాథం ఆగ్రహం వ్యక్తం చేశారు. పాదయాత్ర సందర్భంగా సమగ్రశిక్షా అభియాన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామన్న హామీ మేరకు తమను క్రమబద్ధీకరించాలని కోరుతున్నట్లు తెలిపారు. తమ న్యాయమైన సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించకుంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

'సమస్యల పరిష్కారంమే పౌరహక్కుల దినోత్సవం'


సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్

ప్రజాశక్తి- యాదమరి: గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజా సమస్యలను అధికారులు నేరుగా తెలుసుకుని సమస్య పరిష్కరించడం కోసమే పౌరహక్కుల దినోత్సవం జరుపుకుంటున్నామని తహశీల్దార్ హనుమంతు అన్నారు. శనివారం పేరియం బాడీ హరిజనవాడలో పౌరహక్కుల దినోత్సవం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీసు, రెవెన్యూ, అభివద్ధి శాఖల అధికారులు పాల్గొన్నారు. తహశీల్దార్ మాట్లాడుతూ ప్రతిమనిషి జీవించే హక్కులో భాగంగా పౌరహక్కులు ఏర్పడ్డాయని జీవించడం అంటే గౌరవంగా జీవించడం అని తెలిపారు. అనంతరం గ్రామస్తులు గ్రామంలోని సమస్యలు అధికారులు దష్టికి తీసుకెళ్లారు. అర్హులైన వారికి ఇంటి స్థలాలు ఇప్పించాలని, డ్రైనేజీ కాలువలు నిర్మించాలని, గ్రామంలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని అధికారుల దష్టికి తీసుకెళ్లారు. అధికారులు స్పందించి వాటి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. మండల అభివద్ధి అధికారి శివరాజ్, సర్పంచ్ కష్ణవేణి, విలేజ్ రెవెన్యూ అధికారి రెడ్డప్ప పంచాయతీ కార్యదర్శి ఏపీవో బాల, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

చంద్రబాబు ది అసత్య ప్రచారాలు

- కుప్పం ప్రజలు టిడిపి నాయకుల్ని నమ్మరు
- ప్రతికా సమావేశంలో వైసీపీ నేతలు ఆరోపణ


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి రెడ్డప్ప, జెడ్‌పి ఛైర్మన్ శ్రీనివాసులు, ఎమ్మెల్సీ భరత్

ప్రజాశక్తి -రామకుప్పం: కుప్పం నియోజకవర్గంలో మూడు రోజుల పర్యటనలో చంద్రబాబు ప్రజలకు అసత్య ప్రచారాలు చేసి తన ఆధిక్యతను ప్రదర్శిస్తున్నారని, దీన్ని కుప్పం ప్రజలు ఎవరు నమ్మరని చిత్తూరు జిల్లా ఎంపీ రెడ్డప్ప, జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు, ఎమ్మెల్సీ భరత్ పేర్కొన్నారు. శనివారం పత్రిక సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రం జగన్ మోహన్‌రెడ్డి నాయకత్వంలో అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, వైయస్సార్ ఆసరా, వద్ధాప్య పెన్షన్లు పెంపు, విదేశీ విద్యకు ప్రాధాన్యత ప్రజాప్రభుత్వ పాలన సాగుతుందన్నారు. కుప్పం నియోజకవర్గంలో మూడు నెలలకు ఒకసారి చంద్రబాబు పర్యటించి, మాయమాటలు చెప్పి గతంలో దొంగఓట్లతో గెలిచారన్నారు. పర్యటనల్లో ఆయన మాట్లాడుతూ వైసిపి నేతలు ఎవరైనా మైనింగ్‌లో సంబంధం ఉన్నదని నిరూపిస్తే ఎక్కడకైనా వస్తామని సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై ఆరోపణలు చేయడం తగదన్నారు. మాది మాటలు చెప్పే ప్రభుత్వం కాదు.. పనులు చేపట్టడం ప్రజాసమస్యలు పరిష్కరించే ప్రభుత్వం అన్నారు. కుప్పం పర్యటనలో ముఖ్యమంత్రి జగన్ కుప్పంకు నీరు అందిస్తామని హామీ ఇచ్చారు. సుమారు 15 రోజుల్లో కుప్పంకు సాగు, త్రాగు నీరు అందించేందుకు కాలువ పనులు ముమ్మరంగా జరుగుతుందన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో టిడిపి కాంట్రాక్టర్లకు 450 కోట్లు టెండర్లు వదిలి దోచుకున్నారని అన్నారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సహకారంతో నిధులు నష్టం జరిగిన హంద్రీనీవా కాలువ పనులు ఆగకూడదని పనులు చేపట్టారన్నారు. త్వరలో బైరెడ్డిపల్లి నుంచి రామకుప్పం, శాంతిపురం, కుప్పంకు కష్ణాజలాలు రాబోతున్నాయన్నారు. చంద్రబాబు గత 35 సంవత్సరాలుగా కుప్పంలో ఉన్న ప్రజలకు ఒక్క అభివద్ధి, పరిశ్రమ తీసుకురాకపోగా మాయమాటలు చెబుతున్నారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు వైసిపి నేతలపై అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేశారన్నారు. రాష్ట్రంలో 36వేల కిలోమీటర్లు సిసి రోడ్డు చిత్తశుద్ధితో వైసిపి ప్రభుత్వం వేసింది అన్నారు. చంద్రబాబు లక్ష ఓట్ల మెజార్టీ లక్ష్యం అని ప్రచారాలు చేస్తున్నారే తప్ప కుప్పం ప్రజలు వైసిపికి మద్దతు పలుకుతున్నారు. ముఖ్యమంత్రి పాడి రైతులకు లాభసాటిగా పాల ఉత్పత్తి అమూల్ డెయిరీలను తీసుకొచ్చారు. డీకేటి భూములను రెగ్యులైస్ భూములుగా మార్చారన్నారు. రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు వైసిపి ప్రభుత్వంలో నిర్మాణాలు జరిగిందన్నారు. మినీ ఎయిర్పోర్ట్ కోసం రైతులను అన్యాయంగా సర్వనాశనం చేశారన్నారు. మూడుసార్లు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పుప్పానికి ఏమి చేశారని ప్రశ్నించారు. కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు బాబురెడ్డి, ఎంపీపీ సుబ్రహ్మణ్యం, కో కన్వీనర్ చంద్రారెడ్డి, సర్పంచులు మురళి, రాజగోపాల్, మోహన్ నాయక్, ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్ వేణుగోపాల్ గౌడ్, నారాయణ స్వామి, మురుగేష్, నారాయణ రెడ్డి, జయప్ప, గోవిందప్ప తదితరులు పాల్గొన్నారు.

రికార్డులు భద్రపరిచే గదులను పరిశీలించిన కమిషనర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగరపాలక కార్యాలయంలో అన్ని విభాగాలకు సంబంధించి రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలని, రికార్డు రూమ్‌ను పకడ్బందీగా నిర్వహించాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ అధికారులను ఆదేశించారు. శనివారం నగరపాలక కార్యాలయంలోని రికార్డులు భద్రపరిచే గదులను కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డు గదుల్లో రికార్డుల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండడంపై అసంతప్తి వ్యక్తం చేశారు. రికార్డు రూమ్ నిర్వహణకు సంబంధించి సత్వరం చర్యలు చేపట్టాలని సహాయ కమిషనర్ను ఆదేశించారు. అధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేసి రికార్డులను విభాగాల వారీగా క్రమబద్ధీకరించాలని, రికార్డు రూమ్‌ను సరికొత్తగా తీర్చిదిద్దాలన్నారు. అంతకుముందు కమిషనర్ రెవెన్యూ, ఇంజనీరింగ్ విభాగాలను పరిశీలించారు. రెవెన్యూ విభాగంలో పేరుకుపోయిన రికార్డులను రికార్డు గదికి తరలించాలని, అధికారులు, ఉద్యోగులకు సరిపడేలా ఛాంబర్లు, సీటింగ్ అరేంజ్మెంట్లు చేపట్టాలని ఏఈ రజినీని ఆదేశించారు. కమిషనర్ వెంట సహాయ కమిషనర్ గోవర్ధన్, రెవెన్యూ, ఇంజనీరింగ్, ప్రజారోగ్య విభాగం అధికారులు ఉన్నారు.

తిరుమలలో మళ్లీ చిరుత కలకలం

కెమెరాలకు చిక్కిన చిరుత, ఎలుగుబంటి
భద్రతపై టిటిడి కట్టుదిట్టమైన చర్యలు




ప్రజాశక్తి- తిరుమల: తిరుమల నడక మార్గంలో మళ్లీ చిరుత సంచారం కలవరపెడుతోంది. 6 నెలలుగా ఏడుకొండలు ఎక్కాలంటేనే భక్తులు భయపడుతున్న పరిస్థితి నెలకొంది.6 నెలల క్రితం కౌశిక్ పై చిరుత దాడి, ఆగస్టులో లక్షితను చంపిన చిరుత ఇలా వరుస ఘటనలతో బెంబేలుతున్న భక్తులు ఇప్పుడు తిరిగి నడక మార్గం లో సంచరిస్తుండడం గుబులు రేపుతోంది. చిరుతల భయం లేకుండా టీటీడీ భరోసా ఇస్తుందా, వైల్డ్ లైఫ్ ఆఫ్ ఇండియా ఇచ్చిన మార్గదర్శకాలతో అటవీశాఖ చర్యలు తీసుకుంటుందా అన్నదే ఇప్పుడు ప్రశ్నగా మిగిలింది. తిరుమల నడకమర్గాల్లో చిరుతల భయం భక్తలను ఇప్పట్లో వీడేలా లేదు. చిరుతల సంచారం తగ్గిందంటున్న టిటిడి నడక మార్గాల్లో ఆంక్షలను సడలించింది టిటిడి. ఇప్పుడు తిరిగి నడక మార్గానికి దగ్గర్లోనే సంచరిస్తున్న చిరుతలు, ఎలుగుబంట్ల నుంచి భయాన్ని పోగొట్టేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో తెలియక తల పట్టుకుంటుంది. నడక మార్గాల్లో భక్తులకు కర్రలు ఇస్తున్న టీటీడీ గుంపులు గుంపులుగానే తిరుమల యాత్ర కొనసాగేలా చర్యలు తీసుకుంది. మరోవైపు ఆంక్షలు పూర్తిగా ఎత్తివేసేందుకు అటవీశాఖ అనుమతి తీసుకోవాలని భావిస్తున్న తరుణంలో ఈ నెల 26 నుంచి వరుసగా చిరుత, ఎలుగుబంటి సంచరిస్తుండడం అటవీ శాఖలో ఆందోళన కలిగిస్తుంది. మొదటి ఘాట్ రోడ్ లోని ఎలిఫెంట్ ఆర్చ్ సమీపంలోనే చిరుత, ఎలుగుబంటి సంచారం అటవీశాఖ ఏర్పాటు చేసిన ట్రాప్ కెమెరాల్లో ఇమేజెస్ క్యాప్చర్ అయ్యాయి. నరసింహస్వామి ఆలయం సమీపంలోనే చిరుత సంచారం కొనసాగినట్లు అటవీ శాఖ కూడా భావిస్తోంది. ఒకే ఫ్యామిలీకి చెందిన చిరుతలు ఈ ప్రాంతంలో సంచరిస్తున్నట్లు గుర్తించిన అటవీశాఖ నడక మార్గానికి దగ్గరగా వస్తే బంధించేందుకు ప్రయత్నిస్తోంది. కౌశిక్, లక్షితపై దాడి చేసిన ప్రాంతంలోనే చిరుతల సంచారం కొనసాగుతున్నట్లు గుర్తించిన అటవీశాఖ ఆ ప్రాంతమంతా చిరుతల ఆవాసంగానే భావిస్తుంది.టీటీడీ సహకారంతో నడక మార్గంలో వచ్చే భక్తులకు ఎలాంటి అపాయం తలపెట్టకుండా చేపట్టాల్సిన చర్యలన్నీ తీసుకుంది. ఇప్పటికే ఆరు చిరుతలను బంధించిన అటవీ శాఖ నిరంతర నిఘా కొనసాగిస్తుంది. కావలసినంత సిబ్బందితో అలిపిరి నడక మార్గంలోని ఏడవ మైలు, నరసింహ స్వామి ఆలయం ప్రాంతాల్లో నిఘా కట్టుదిట్టం చేసింది. వైల్డ్ లైఫ్ ఆఫ్ ఇండియా అనుమతిస్తేనే కంచె నిర్మాణం చేపట్టాలా లేక ఇతర చర్యలతో చిరుతల భయం లేకుండా చేయాలా అని ఆలోచిస్తుంది. ఇక ఏడుకొండల వాడా వెంకటరమణా గోవిందా గోవిందా అంటూ తిరుమల కొండెక్కే భక్తులకు రెండ్రోజుల క్రితం గుర్తించిన చిరుత ఎలుగుబంటి సంచారం భక్తుల వెన్నులో వణుకు పుట్టించింది. ఇప్పటికీ తిరుమల కొండెక్కే భక్తులు తగిన జాగ్రత్తలు తీసుకొని నడక మార్గంలో తిరుమల యాత్ర కొనసాగిస్తున్న పరిస్థితి ఉండగా ఇప్పుడు తిరిగి కదలిక కంగారు పెట్టిస్తుంది. చిరుతల సంచారం పై నిరంతర నిఘా కొనసాగిస్తున్న అటవీశాఖ అలిపిరి నడక మార్గం, శ్రీవారి మెట్టు మార్గం లో ప్రస్తుతం 300కు పైగానే ట్రాప్ కెమెరాలు, దాదాపు 100 మంది సిబ్బందిని అందుబాటులో ఉంచింది. చిరుతల కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ నడకమార్గానికి దగ్గరగా రాకుండా చర్యలు చేపట్టింది. వైల్డ్ లైఫ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా కు చెందిన సైంటిస్ట్ టీం అలిపిరి నడక మార్గం, శ్రీవారి మెట్టు మార్గాలలో పర్యటించి చిరుతల సంచారం వల్ల భక్తులకు ఇబ్బంది లేకుండా చేపట్టాల్సిన చర్యలపై సర్వే నిర్వహించింది. ఈ మేరకు క్షేత్రస్థాయి పరిశీలన చేసిన వైల్డ్ లైఫ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా సైంటిస్ట్ టీం శేషాచలం అటవీ ప్రాంతంలోని వన్యప్రాణులు నడక మార్గాలు, ఘాట్ రోడ్లను దాటే సమయంలో ఇబ్బంది పడకుండా తీసుకోవలసిన చర్యలు చేపట్టాల్సిన నిర్మాణాలపై కూడా ఆరా తీసి నివేదిక ఇచ్చింది.

అలిపిరి నడక మార్గం, శ్రీవారి మెట్టు మార్గంలో కంచె నిర్మాణం చేపట్ట నుందా లేక ఎలివేటెడ్ వాక్ వే ల నిర్మాణం అవసరమా అన్నదానిపై ఇంకా ఇలాంటి నిర్ణయము తీసుకోలేదు. స్కై వేస్ లాంటి ఓవర్ పాస్ లు, అండర్ పాస్ లపై కూడా చర్చ జరిగినా ఏ ఏ ప్రాంతాల్లో నిర్మించాలన్న దానిపై కూడా ఎక్స్పర్ట్స్ టీం పరిశీలించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఇచ్చిన నివేదిక ఆధారంగానే టీటీడీ కూడా తిరుమల నడకమార్గాల్లో శాశ్వత ప్రాతిపదికన చిరుతల దాడులకు ఫుల్ స్టాప్ పెట్టాలని భావిస్తోంది. అయితే తరచూ నడక మార్గాల్లో సంచారిస్తూ అతిధుల్లా భక్తులకు కనిపిస్తున్న చిరుతలు ఎలుగుబంట్లు వెన్నులో వణుకు పుట్టిస్తూనే ఉన్నాయి.

'సమ్మె'... సై'రన్'..!





ప్రజాశక్తి-తిరుపతి సిటీ: రాష్ట్రంలో సమ్మె సైరన్ మోగింది. రాష్ట్ర వ్యాప్తంగా పలు రంగాల్లో పని చేస్తున్న కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ రోడ్డెక్కారు. శాంతియుత పద్ధతుల్లో వినూత్న రీతిలో తమ నిరసనను తెలియజేస్తూ ప్రభుత్వం స్పందించాలని నినదిస్తున్నారు. కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కోసం పోరుడుతున్న కార్మికులను ఓదార్చి, భరోసా ఇవ్వాల్సిన పాలకులు బెదిరింపులకు దిగుతుండడం గమనార్హం.

రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో స్వల్ప వేతనాలతో బతుకులీడుస్తున్న అంగన్‌వాడీ, మున్సిపల్, గ్రామ/వార్డు సచివాలయ వాలంటీర్లు, సమగ్ర శిక్ష తరదితర రంగాల్లోని చిరుద్యోగులు ఆందోళనబాట పట్టడంతో ఊపిరాడని ప్రభుత్వం అందులోంచి బయటపడేందుకు అవాస్తవాలను ప్రచారం చేసేందుకు పూనుకుంటోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంగన్‌వాడీలు 20 రోజులుగా సమ్మె చేస్తున్నారు. అందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని అంగన్‌వాడీలకు చెందిన వర్కర్లు, హెల్పర్లు, మినీవర్కర్లు ఈ సమ్మెలో పాల్గొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ కంటే అదనంగా వేతనం ఇవ్వాలి. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ ఇవ్వాలి. రిటైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షలు ఇవ్వాలి. వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలి అనేవి ప్రధాన డిమాండ్లు. దీంతో వారిని బెదిరించేందుకు ప్రభుత్వం పూనుకుంది. 2019లో తాము అధికారంలోకి వచ్చిన వెంటనే వెయ్యి రూపాయలు వేతనం పెంచామని, తెలంగాణ పెంచిన ప్రతి సారి ఆంధ్రప్రదేశ్‌లోనూ పెంచుతామని తామేమి హామీ ఇవ్వలేదని సాక్షాత్తు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ వెల్లడించడం శోచనీయం. ఇంకో పక్క తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కార్మికులు నిరవధిక సమ్మెకు దిగారు. ఐదు రోజులుగా జిల్లా వ్యాప్తంగా సమ్మెను ఉధృతం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మికులు తమ నిరసన గళం వినిపించారు. మెడకు ఉరితాళ్లు వేసుకుని వినూత్నరీతిన నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కార్మికుల సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు ప్రభుత్వం పోటీ కార్మికులను రంగంలోకి దిపండం గమనార్హం. దీంతో ఈ నెల 31 నుంచి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని, మంచినీరు, కరెంట్‌తో సహా అన్ని సేవను బంద్ చేస్తామని కార్మిక సంఘాలు ప్రభుత్వాన్ని హెచ్చరించాయి.

మరోపక్క సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేపడుతున్నారు. జిల్లాలో వీరి సమ్మె శనివారంతో 11వ రోజుకు చేరుకుంది. తమకు హెచ్‌ఆర్ పాలసీ ప్రకటించాలని, సమాన పనికి సమానవేతనం ఇవ్వాలని, మినిమం టైం స్కేల్ ఇవ్వాలని, తదితర డిమాండ్లతో వినూత్న రీతిలో బిక్షాటన, మానవహారం, వంటావార్పు చేపడుతూ జాతీయ నాయకుల విగ్రహాలకు వినతిపత్రాలు అందించారు. వీరి నిరసనపై స్పందించి న్యాయం చేయాల్సిన ఎస్ఎస్ఏ అధికారులు ఏకంగా షోకాజ్ నోటీసులు జారీ చేయడం బాధాకరం.

ఇంక పక్క వాలంటీర్లు సమస్యల పరిష్కారానికి నిరసన తెలియజేస్తే ఉద్యోగాల నుంచి తొలగించడం హేయమైన చర్య అని, తొలగించిన వారిని ఉద్యోగాల్లోకి తీసుకోవాలని డిమాండు చేశారు. లేదంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మరోపక్క విఆర్‌వోలు, ఆశా వర్కర్లు, టిటిడి అటవీ కార్మికులు నిరసన దీక్షలు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని రంగాల్లోని కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికులు తమకు న్యాయం చేయాలని కోరుతూ ఆందోళన బాట పడుతున్నారు. నిరసన తెలిజేస్తున్న కార్మికులు రాజకీయ పార్టీలు సిపిఎం, సిపిఐ, ఐఎఫ్‌టియు, కాంగ్రెస్, జనసేన, టిడిపి, ఆఫ్, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాల, మహిళా సంఘాలు సంపూర్ణ మద్దతు తెలియజేశాయి. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు స్పందించి కార్మికులకు న్యాయమైన కోర్కెలు తీర్చాలని పలువురు మేధావులు కోరుతున్నారు. కొసమెరుపు ఏమంటే సమ్మె చేస్తున్నది ఎందుకంటే జగనన్న అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మాత్రమే.


నాడు- నేడు పనులతో పాఠశాలలు అభివృద్ధి : ఎంపి



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపి రెడ్డప్ప

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: రాష్ట్రంలో నాడు -నేడు పనులతో పాఠశాలల అభివృద్ధికి దోహదపడుతున్నాయని చిత్తూరు ఎంపి రెడ్డప్ప పేర్కొన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వద్ద మొదటి దశ నాడు- నేడు పనులు 27 పాఠశాలలో పూర్తి అయిన సందర్భంగా శిలాఫలకం ఆవిష్కరించారు. ఎంపిపి మొగసాల రెడ్డప్ప, మండల సచివాలయకన్వీనర్లు, సర్పంచులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైసిపి నాయకుల మృతికి ఎమ్మెల్సీ సంతాపం



మృతులకు నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్సీ భరత్, వైసిపి నేతలు

ప్రజాశక్తి - రామకుప్పం: మండల పరిధిలోని ఉనిసిగానిపల్లి పంచాయతీలోని పెద్దగానూరు, అనిగానూరు గ్రామాలకు చెందిన వైయస్సార్‌సిపి సీనియర్ నాయకులు తిమ్మారెడ్డి, వెంకటప్ప శనివారం మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ భరత్ మతదేహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి మతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. అనంతరం అంత్యక్రియలకు రూ.10వేలు తన వంతు సహాయంగా అందించారు. ఎమ్మెల్సీ వెంట ఎంపీపీ సుబ్రహ్మణ్యం, సర్పంచ్ నేత్రవతి, రెస్కో డైరెక్టర్ నాగిరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ లలితా మురుగేష్, ఎంపీటీసీలు గురప్ప, వెంకట్రామ గౌడ్ ఉన్నారు.

రైతులకు విత్తనాలు పంపిణీ




ప్రజాశక్తి - వెదురుకుప్పం: మండలంలోని మాంబేడు గ్రామపంచాయతీ పరిధిలోని ధర్మాచెరువు గ్రామంలో శనివారం వ్యవసాయ విశ్వవిద్యాలయం తిరుపతి వారు ఎస్సీ సబ్‌ప్లాన్ కార్యక్రమం కింద 20 మంది రైతులను గుర్తించి వారి పొలాలలో మట్టిని మూణాలను సేకరించారు. వేరుశెనగ విత్తనాలు 30కేజీలు, అలసందల విత్తనాలు 3.30 కేజీలు అదేవిధంగా జీవన ఎరువులు ట్రైకోడెర్మా విరిడే పాస్ఫో బ్యాక్టీరియా వంటివి ఉచితంగా సరఫరా చేశారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కళాశాల సీనియర్ శాస్త్రవేత్తలు వసుధా, రూపేష్ కుమార్‌రెడ్డి, వ్యవసాయఅధికారి సి.వనిత రైతులు పాల్గొన్నారు.

తుపాను బాధిత రైతులకు సబ్సిడీ విత్తనాలు



ప్రజాశక్తి- నగరి: మిచౌంగ్ తుపాను వలన నష్టపోయిన మండలంలోని ఎం.కొత్తూరు, ఓజీ కుప్పం ఆర్బీకే పరిధిలోని రైతులకు సబ్సిడీ విత్తనాలను మంత్రి ఆర్కేరోజా సోదరులు రాంప్రసాద్‌రెడ్డి పంపిణీ చేశారు. శనివారం ఆర్బీకేల వద్ద బాధిత రైతులు 61మందికి వేరుశనగ విత్తనాలు, 25మందికి ఉద్దులు విత్తనాలను 80శాతం సబ్సిడీపై అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాన్ బాధితులను వైసిపి ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. వ్యవసాయ అధికారి రాఘవేంద్ర యాదవ్, ఆర్బీకే చైర్మెన్ బుజ్జిరెడ్డి, వైస్ ఎంపిపి డిల్లి, ఎంపీటీసీ జ్యోతి, మండల సచివాలయ కన్వీనర్ హరి, సర్పంచ్‌లు నరసింహులు మోహన్, నాయకులు దామునాయుడు, జగదీష్, చిన్ని తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి



యూటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈవో

ప్రజాశక్తి- కార్వేటినగరం: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కషి చేయాలని మండల విద్యాశాఖ అధికారులు విజయకుమార్, మనోహర్‌కుమార్ అన్నారు. శనివారం ఎంఈవో కార్యాలయం ఆవరణంలో 2024 యూటీఎఫ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎంఈవోలు మాట్లాడుతూ ప్రభుత్వం అవలంభిస్తున్న నూతన విద్యావిధానాన్ని విద్యార్థులకు అందించేలా ఉపాధ్యాయులు కషిచేయాలన్నారు. అనంతరం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజు జయశంకర్ మాట్లాడుతూ యూటీఎఫ్ ఆవిర్భావం నుండి ఉపాధ్యాయుల సమస్యలపై ఆర్గనైజలు కషి చేస్తోందని గుర్తు చేశారు. జిల్లా కార్యదర్శులు వెంకటేష్, జ్యోతి, మండల గౌరవాధ్యక్షుడు వేణుగోపాల్, ఉపాధ్యాయులు పల్గొన్నారు.

గంగాధర నెల్లూరు సిఎస్ఐ చర్చికి 94 ఏళ్లు

ప్రజాశక్తి - గంగాధర నెల్లూరు: నూతన సంవత్సరం వేడుకలు పురస్కరించుకుని గంగాధర నెల్లూరు దళితవాడలోని సిఎస్ఐ చర్చిను ముస్తాబు చేశారు. గంగాధర నెల్లూరు దళితవాడలో సిఎస్ఐ చర్చి నిర్మించి 94 ఏళ్ళు పూర్తి కావస్తోంది. సోమవారం నూతన సంవత్సరం పురస్కరించుకుని పాస్టర్ రెవరెండ్ సురేష్, సంఘకాపరి సుందర్‌రాజ్, సభవారి గర్ రాజేష్‌లతోపాటు దళితవాడ పెద్దలు సిఎస్ఐ చర్చిని సుందరంగా ముస్తాబు చేసి, విద్యుత్ దీపాలంకరణలు చేశారు.

నిబంధనలు అతిక్రమిస్తే కఠినచర్యలు: ఎస్పీ



ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: గతంలో చిత్తూరు జిల్లలో నూతన సంవత్సర వేడుకలలో బాగంగా డిసెంబర్ 31 రాత్రి కొంతమంది యువకులు మద్యం తాగి డ్రంక్ అండ్ డ్రైవింగ్ చేసి వాహనాలు నడపడం వలన కొన్ని రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలను కోల్పోయారు. అదేవిధంగా మద్యం మత్తులో గ్రూపులుగా ఏర్పడి గొడవలు జరిగి శాంతిభద్రతల సమస్యలు కూడా తలెత్తాయి. వాటిని దష్టిలో పెట్టుకొని నూతన సంవత్సర వేడుకలలో ప్రజలు పాటించవలసిన నియమ నిబంధనలను జిల్లా ఎస్పీ వివరించారు.

- బహిరంగ ప్రదేశాల్లో, రోడ్లపై ఎటువంటి వేడుకలకు అనుమతి లేదు
- వైన్ షాపులు, బార్‌లకు రాత్రి 10 గంటల తరువాత అనుమతి లేదు
- డిసెంబర్ 31వ తేదీన రాత్రి పది గంటల తరువాత ప్రజలు గుంపులు గుంపులుగా తిరగడం, ఒకే ప్రదేశంలో గుమిగూడడం చేయకూడదు.
- అన్ని పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో ముఖ్యమైన జంక్షన్‌లు అదే విధంగా ముఖ్యమైన ప్రదేశాలలో పికెట్‌లు వేయడం జరుగుతుంది.

-- 31 రాత్రి నుండి జనవరి 1 విద్యాసంస్థలు, హాస్టళ్లు మొదలైన వాటి వద్ద పిక్కెట్‌లు ఏర్పాటు చేయడం జరుగుతుంది.

- బహిరంగ మద్యపానం, ట్రిపుల్ రైడింగ్ పూర్తిగా నిషేధం.
- 31 రాత్రి సమయాలలో వాహనాల తనిఖీలు ఉంటుంది. కావున రాష్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడుపుతూ దొరికితే కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటాం.
- ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్ లు తీసి అధిక శబ్దాలతో రోడ్లపైకి వచ్చిన వ్యక్తులపై కఠినంగా వ్యవహరిస్తాం.
- ఎవరైనా వ్యక్తులు మద్యం మత్తులో అత్యుత్సాహం ప్రదర్శించి పబ్లిక్ ఆస్తులు కాని ఇతరులకు సంబందించిన ఆస్తులను ధ్వంసం చేస్తే వారి పై కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుంది.
- నూతన సంవత్సరం సందర్భంగా ఎవరైనా వ్యక్తులు అసభ్యకరమైన, అభ్యంతకరమైన అంశాలు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తే వారి పైన కఠిన చర్యలు తీసుకుంటాం.
- రోడ్లపై ఎటువంటి కేక్ కటింగ్‌కు అనుమతి లేదు. కేక్ కటింగ్ చేయాలనుకునే వారు తమ తమ ఇళ్లలోనే వారి కుటుంబ సభ్యులతో వేడుకలు చేసుకోవాలన్నారు.
- తల్లిదండ్రులు కూడా వారి పిల్లలను 31 అర్ధరాత్రి వేడుకలు జరుపుకునేదానికి బయటకు వెళ్ళకుండా చూసుకొని ఇంట్లోనే వేడుకలు జరుపుకునేలా చూసుకోవాలి.
- ప్రజల రక్షణార్ధం 31 రాత్రి అంతా బ్లూకోట్, రక్షక్ టీంలు రాత్రిళ్ళు గస్తీ నిర్వహిస్తామని తెలియజేస్తున్నాం.
- ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలిగిన డయల్ 100/112 లేదా సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు ఫోన్ చేయగలరు.

రెవెన్యూశాఖ పనితీరుపై మండిపడ్డ సర్పంచులు



సమావేశంలో పాల్గొంటున్న ఎంపీ రెడ్డప్ప

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండలంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సాధారణ సర్వసభ సమావేశం ఎంపీడీవో అధ్యక్షతన శనివారం జరిగింది. ఈకార్యక్రమానికి ఎంపీ రెడ్డప్ప, ఎంపీపీ రెడ్డప్ప హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అభివద్ధి సమస్యలపై ఆరా తీశారు. ఇందులో భాగంగా హౌసింగ్ ఏఈ మాట్లాడుతూ మండలంలోని 1977 నూతన గహాలకు ప్రభుత్వం వారు మంజూరు చేయగా వాటిలో 1230 ఇళ్లు పూర్తిదశలో ఉన్నాయని, ప్రస్తుతం 840 ప్రతిపాదన పొందేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. అలాగే విద్యుత్ శాఖ ఏఈ మాట్లాడుతూ జగనన్న లేఔట్లలో నిర్మిస్తున్న గహాలకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించామని, ఇక ఏమైనా పెండింగ్లో ఉంటే తమ దష్టికి తీసుకొస్తే వెంటనే మీటర్ అందజేస్తామని తెలియజేశారు. సర్పంచులు మాట్లాడుతూ ట్రాన్స్‌ఫార్మల లోటును భర్తీ చేయాలని అడగగా ఏఈ స్పందించి మండలంలో 54 ట్రాన్స్‌ఫార్మలకు డిడి కట్టారని వారికి త్వరలో అమర్చడం జరుగుతుందని హామీ ఇచ్చారు

రెవెన్యూ శాఖపై ఫైర్ అయినా సర్పంచులు

భూపంపిణీ కార్యక్రమంలో మండలంలో గ్రామంలో అవకతవకులు ఉన్నాయని వీఆర్వోలు సర్పంచ్లకు తెలియకుండా ఆ పని పూర్తిచేశారని తెలిపారు. అంతేకాకుండా మండల రెవెన్యూ సర్వేర్ పనితీరు సర్లేదని, రైతులను, ప్రజల పనులు చేయకుండా కాలం గడుపుతున్నారని తెలిపారు. పంచాయతీ రాజ్ విద్యాసాగర్ మాట్లాడుతూ మండలంలో 40 రోడ్లకు పైగా సిసి రోడ్లు వేశారని తెలిపారు. అలాగే మండలంలో కొన్ని జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో ఏడవ తరగతి నుండి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు క్లాస్‌లో నూటికి 15శాతం విద్యార్థులు చదవడం రాయడం కూడా రావడం లేదని, మండల విద్యాశాఖ అధికారులు చూచిచూడనట్లు వ్యవహరిస్తున్నారని ఉపాధ్యాయుల పనితీరు మార్చుకోకపోతే భవిష్యత్తులో పేరుకే 10 పాసు అయి, వారు ఇంటికే పరిమితం కావల్సి ఉంటుందన్నారు. దీనిపై ఎంపీపీ ఎంఈఓ పాఠశాలకు వెళ్లి విద్యార్థుల చదువులపై ఆరా తీయాలని ఆదేశించారు. మండల ఏవో మాట్లాడుతూ సర్పంచులు ఎంపీటీసీలు ద్వారా రైతులకు చెప్పి ఆర్‌బికే సిబ్బంది ద్వారా పంట నమూనా సేకరించే విధంగా రైతులకు చెప్పాలని ఆదేశించారు. ఉపాధి హామీ ఏవో మాట్లాడుతూ గతంలో కూలి కంటే రోజు కూలి రూ.200లు పెంచారని, ఫీల్డ్ అసిస్టెంట్, సర్పంచ్, ఎంపీటీసీ గ్రామాల్లో నూతన పని కొరకు ప్రతిపాదన అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజేంద్ర బాలాజీ, వివిధశాఖల అధికారులు, సర్పంచులు ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శులు వీఆర్వోలు పాల్గొన్నారు.

అన్ని వార్డులలోనూ అభివృద్ధి పనులు

- మున్సిపల్ ఛైర్మన్ పీజీ నీలమేఘం

పలు అభివృద్ధి కార్యక్రమాలకు కౌన్సిల్ ఆమోదం



కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్మన్ పీజీ నీలమేఘం

ప్రజాశక్తి- నగరి: అన్ని వార్డులలోను అభివృద్ధి పనులు చేపడుతున్నామని మున్సిపల్ ఛైర్మన్ పీజీ నీలమేఘం అన్నారు. శనివారం నగరి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సాధారణ సమావేశం నిర్వహించారు. డీఈ నరేష్ ఆదేశానుసారం మున్సిపల్ సిబ్బంది సమావేశపు అజెండాను సభ్యులకు చదివి వినిపించారు. అజెండాలో ఏవైనా అభ్యంతరాలున్నా, వార్డుల్లో ఏవైనా సమస్యలున్నా తెలపాలంటూ మున్సిపల్ ఛైర్మన్ సభ్యులను కోరారు. ఈ సందర్భంగా వైస్‌చైర్మన్ బాలన్, విప్ దయానిధి హౌసింగ్ కేటాయించిన వారిలో ఇంకా గహనిర్మాణాలు చేపట్టనివారు, ఇచ్చిన ప్రాంతం వద్దని మరో ప్రాంతం కావాలని కోరిన వారి కారణంగా ఖాళీగా ఉన్న స్థలాల వివరాలను తెలపాలని హౌసింగ్, టీపీబీవో, రెవెన్యూ అధికారులను కోరారు. ఆ స్థలాలను ప్రస్తుతం స్థలం కోసం ధరఖాస్తు చేసుకున్నవారికి కేటాయిస్తే వారైనా నిర్మాణాలు చేపడుతారన్నారు. దీనిపై అధికారులు సమాధానమిస్తూ జాబితాను తాము అందిస్తామన్నారు. కౌన్సిలర్ భారతి మాట్లాడుతూ ఇటీవల అధిక వర్షాలకు కుశస్థలి నదిపై నీరుపాడంతో రోడ్డు దెబ్బతిందని దానికి మరమ్మత్తులు చేపట్టాలని కోరారు. దీనిపై ఛైర్మన్ మాట్లాడుతూ నదిపై నూతన వంతెన మంజూరైందని సాంకేతికపరమైన పనులు పూర్తిచేసుకోవాల్సి ఉందని అప్పటి వరకు ఉన్న వంతెనకు మరమ్మత్తులు చేపడతామన్నారు. మంత్రి ఆర్కేరోజా సహకారంతో మున్సిపల్ పరిధిలో అన్ని వార్డుల్లోను అభివద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ఇటీవలే సుమారు రెండు కోట్ల మేర సిమెంటు రోడ్లు, మురుగు కాలువల నిర్మాణ పనులు ప్రారంభించగా అవి వేగంగా జరుగుతోందన్నారు. ప్రజావసరాలకు తగిన విధంగా అభివద్ధి పనులు చేస్తూ వెళుతున్నామన్నారు. ఈ సమావేశంలో వైస్‌చైర్మన్ వెంకటరత్నం, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు


బంగారుపాళ్యం: ప్రభుత్వం నిర్ణయించిన తేదీలలోనే సంక్షేమ పథకాలు పంపిణీ చేపట్టాలని ఇన్చార్జ్ ఎంపీడీవో హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. శనివారం మండల కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు వెల్ఫేర్ అసిస్టెంట్లు గ్రామవాలంటరీలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి నెలలో ప్రభుత్వం సంక్షేమ పథకాల తేదీలను ఖరారు చేసిందని ఆ తేదీలలోనే సంక్షేమ పథకాలు పంపిణీ చేపట్టాలని తెలిపారు. సంక్షేమ పథకాలు అందని వారిని గుర్తించి వారిని నమోదు ప్రక్రియ చేపట్టాలన్నారు. జనవరి నెల వద్దాప్య పింఛన్ పంపిణీలో రూ.250లు పెంచి రూ.3వేలు పింఛన్‌ను అందించనున్నట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు దుర్గాప్రసాద్, శంకర్, అవంతి, మధు, శివకుమార్, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు

ఎస్ఆర్ పురం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలను రానున్న కొత్త సంవత్సరంలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారికి వివరించి అందించాలని ఎంపీడీవో కష్ణయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో సంక్షేమ పథకాలకు అర్హులైన వారిని గుర్తించాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పింఛనుదారులకు జనవరి నెల నుంచి పెంచిన రూ.3వేలు అందిస్తారన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ బెన్నురాజు, ఎంపీపీ సరిత, సర్పంచ్ హరిత కుప్పయ్య, జనార్ధన్ పాల్గొన్నారు.

చౌడేపల్లి : గడప గడపకు తిరిగి వైఎస్సార్‌సీపీని గెలిపించుకుందామని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కూరపర్తి అంజిబాబు అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గాజుల రామ్మూర్తి అధ్యక్షతన పెన్షన్ల పెంపు వాటి నిర్వహణపై సచివాలయ ఉద్యోగులు వాలంటీర్లు గహసారుదులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. మండల ఉపాధ్యక్షుడు నరసింహులు యాదవ్, సింగిల్ విండో అధ్యక్షులు రవిచంద్రారెడ్డి, వైసిపి రాష్ట్ర వాణిజ్య విభాగ జాయింట్ కార్యదర్శి గ్రంథం మంజునాథ్, మండల సర్పంచుల సంఘ అధ్యక్షులు కష్ణారెడ్డి, ఎంపీడీవో సుధాకర్ పాల్గొన్నారు.

నూతన అధ్యక్షులు నియామకం

ప్రజాశక్తి- వెదురుకుప్పం: మండల కాంగ్రెస్ అధ్యక్షులు నియామకం కాణిపాకంలోని ఎల్బీ కన్వెన్షన్ హాల్‌లో శనివారం పూతలపట్టు నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈసందర్భంగా చిత్తూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోటుగారి భాస్కర్ ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లాలోని 27మండల అధ్యక్షులను, నాలుగు మున్సిపాలిటీ అధ్యక్షులను నూతనంగా నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పోటుగారి భాస్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయడం కోసమే నూతన అధ్యక్షులను నియమించినట్లు ఆయన అన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా విజయదుందుభి మోగిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు త్వరలో బూత్ కమిటీలను ఏర్పాటు చేసుకొని ఎన్నికలకు సిద్ధం కావాలని పోటుగాడు భాస్కర్ పిలుపునిచ్చారు.



నేడే ఆఖరు..

అపరాధ రుసుం లేకుండా పన్నులు చెల్లించండి

ఆదివారం నగరపాలక కౌంటర్ పనిచేస్తుంది

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రెండవ అర్థ సంవత్సరం పన్నులను ఏలాంటి అపరాధరుసుం లేకుండా చెల్లించడానికి ఆదివారమే ఆఖరి అవకాశమని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 31వ తేదీలోగా 2023-24 ఆర్థిక సంవత్సరం పన్నును చెల్లించి అపరాధ రుసుం నుంచి మినహాయింపు పొందాలన్నారు. ఆఖరి రోజు కావడంతో ఆదివారం రోజున నగరపాలక కార్యాలయంలో పురసేవాకౌంటర్ యధావిధిగా పనిచేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని పన్ను చెల్లింపుదారులు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

ఓంశక్తి యాత్రకు ఉచిత బస్సులు



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిజెఎం చారిటబుల్ ఫౌండేషన్ చైర్మెన్ గురజాల జగన్ మోహన్, తండ్రి సంస్థ నిర్వాహకులు గురజాల చెన్నకేశవులు నాయుడు ఓం శక్తి మహిళా భక్తులుకు ఉచితంగా చీరలను పంపిణీ చేశారు. చిత్తూరు రూరల్ మండలం పరిధిలోని మాపక్షి పంచాయతీలో, కార్పొరేషన్ పరిధిలోని 11వ వార్డు చెరువు ముందర కాలనీలో ఒంశక్తి పూజలో పాల్గోని మహిళా భక్తులకు ఉచిత చీరలు పంపిణి చేసి మెల్‌మరువత్తూరు యాత్రకు జిజెఎం చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత బస్సులను జెండా ఊపి యాత్రను ప్రారంభించారు.

మెడికల్ ఎంప్లాయిస్ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- యాదమరి: ఏపీ పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ప్రభావతి దేవి ఆవిష్కరించారు. జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ వైద్య, ఆరోగ్యశాఖ ఉద్యోగులు, అధికారులు వేరు కాదని చిన్నచిన్న సమస్యలు ఏదైనా ఉంటే తమ దష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది తమకు అప్పగించిన పనులు సకాలంలో పూర్తి చేస్తున్నారు కనుకనే తమకు మంచి పేరు వస్తున్నదని ఉద్యోగులు అధికారులు కలిసికట్టుగా పనిచేసుకోవాలని పిలుపునిచ్చారు. డిఐఓ డాక్టర్ రవిరాజు, యూనియన్ నాయకులు జ్ఞానశేఖర్, శ్రీనివాసమూర్తి, భోగేశ్వర పిళ్లై, భాను ప్రకాష్, జయంతి, మోహన్ శెట్టి తదితరులు ఉన్నారు.

స్విమ్స్‌లో కార్మిక సమస్యలు పరిష్కరిస్తాం : డైరెక్టర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: స్విమ్స్ ఆసుపత్రిలో దీర్ఘకాలంగా పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు పెంచుతామని, వేధింపులకు గురి చేసే పద్ధతులను ఏమాత్రం సహించేది లేదని, కాంట్రాక్టు కార్మికులు తమ కుటుంబంలో భాగమేనని, తొలగించిన కార్మికులందరినీ ఉద్యోగాల్లోకి తీసుకుంటామని స్విమ్స్ ఆసుపత్రి డైరెక్టర్ ఆర్వి కుమార్ ప్రకటించారు. శనివారం ఉదయం స్విమ్స్ కాంట్రాక్టు, ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కార్మికులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. స్విమ్స్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నేత రవి అధ్యక్షతన ధర్నా జరిగింది. ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి ప్రసంగిస్తూ స్విమ్స్ ఆసుపత్రి టీటీడీ యాజమాన్యంలోకి వచ్చిన తరువాత కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు గణనీయంగా పెరిగాయని, పని భారం విపరీతంగా పెరిగిందని వేతనాలు పెంచలేదని ఆరోపించారు. గతంతో పోలిక చేస్తే కార్మికులకు కష్టాలు విపరీతంగా పెరిగాయని అన్నారు. మహిళా కార్మికులు తీవ్రమైన ఆవేదన చెందుతున్నారని వివరించారు. ఐఎఎస్ అధికారి పర్యవేక్షణలో ఆస్పత్రి ఉన్నప్పటికీ చట్టవ్యతిరేకంగా కార్మికులను తొలగించడం దారుణమన్నారు. పలుమార్లు తమ సమస్యలు విన్నవించినా పట్టించుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు టి.సుబ్రమణ్యం, జి.నాగ వెంకటేష్, టి.మునిరాజా, గంగులప్ప పాల్గొన్నారు.

1న గ్రీవెన్స్ డే రద్దు: కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

2024 జనవరి 1వ తేదీన గ్రీవెన్స్ డేను అనివార్య కారణాలతో రద్దు చేయడమైనదని, ఈ విషయాన్ని గమనించి దూరప్రాంతాల నుంచి సమస్యల పరిష్కారం నిమిత్తం జిల్లా కేంద్రానికి అర్జీదారులు రావద్దని జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

అత్యుత్సాహం ప్రదర్శిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి- ఎస్ఆర్ పురం

ఆంగ్ల నూతన సంవత్సర సందర్భంగా ఈనెల 31వ తేదీన రాత్రి యువత మద్యం తాగి అత్యుత్సాహం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవు అని ఎస్సై షేక్షావలి అన్నారు. ఆయన మాట్లాడుతూ రాత్రి వేళల్లో మద్యం తాగి వాహనాల నడపడం, ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్‌లు తీసి అధిక శబ్దాలతో రోడ్లపై నడపడం,సోషల్ మీడియాలో అభ్యంతకరమైన అంశాలు ప్రచురించడం లాంటి వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ షేక్షావలి తెలిపారు.

శాంతిపురం: ప్రశాంతమైన వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని ఎస్ఐ సుమన్ తెలిపారు. 31వ తేదీ ఆదివారం సాయంత్రం నుంచి ప్రధాన రహదారుల్లో అతిగా మద్యం తాగి వాహనం నడపటం, బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడం వంటివి చేయకూడదని అన్నారు. ప్రజలకు ఇబ్బందికరమంగా బహిరంగ ప్రదేశాల్లో కేక్‌లు కటింగ్ చేయటం వంటి పనులు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

బంగారుపాళ్యం: నూతన సంవత్సర వేడుకల్లో పోలీసులు తెలిపిన ఆంక్షలు అమలు చేయాలని లేకుంటే కేసులు నమోదు చేస్తామని సిఐ నాగరాజురావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలు నిషేధమని వారివారి గహాల్లోనే కుటుంబ సభ్యులతో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలన్నారు. యువత మద్యం మత్తులో వాహనాల నడపడం చట్టరీత నేరమని, నిబంధనలు అతిక్రమిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు.

గంగవరం: మండల ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఆనందోత్సవాలతో జరుపుకోవాలని శాంతి భద్రతలకు ఎటువంటి భంగం వాటిల్లకుండా ఎవరి ఇంట్లో వారు చేసుకోవాలని ఎస్ఐ ప్రతాప్ రెడ్డి తెలియజేశారు. ఎస్ఐ మాట్లాడుతూ 31వ తేదీ రాత్రి 10 గంటల తరువాత ప్రజల గుంపులు గుంపులు తిరగడం, ఒకేచోట ఉండకూడదన్నారు. రాత్రి వాహనాల తనిఖీలు ఉంటుందని, మద్యం తాగి వాహనం నడపడం, త్రిబుల్ రైడింగ్, నేషనల్ హైవే పై బైకు రేస్ వంటివి చేస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అలాగే వీధులలో లేదా రోడ్లపై కేక్ కటింగ్ చేయకూడదన్నారు. రాత్రి 10 గంటల తరువాత బార్లు, హోటళ్లు, రెస్టారెంట్లు, టీ అంగళ్లు సైతం మూసివేయాలని తెలిపారు.బ్లూ కోట్, రక్షక్ టీం లచే రాత్రిళ్ళు గస్తీ నిర్వహించబడునని తెలిపారు.

'టీడీపీ అధికారంలోకి వస్తేనే రాష్ట్ర అభివృద్ధి'

ప్రజాశక్తి -గంగాధర నెల్లూరు: టీడీపీ అధికారంలోకి వస్తేనే రాష్ట్ర అభివద్ధి జరుగుతుందని జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్ తెలిపారు. మండలంలోని నెల్లెపల్లె దళితవాడలో మాజీ ఎంపీటీసీ సభ్యురాలు కష్ణమ్మ, గ్రామకమిటీ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్‌తో కలిసి ఆయన ఇంటింటికి వెళ్లి బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ టిడిపి కరపత్రాలను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టిడిపికి మద్దతుగా నిలవాలని, టిడిపి అభ్యర్థి డాక్టర్ థామస్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు.

'టిడిపి బలోపేతానికి మరింత కృషి చేస్తాం'

చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరిన మాజీ సర్పంచులు

ప్రజాశక్తి- గంగాధర నెల్లూరు

మండల పరిధిలోని నెల్లెపల్లి మాజీ సర్పంచ్ పుష్పరాజ్, బుక్కపట్నం మాజీ సర్పంచ్ దేవరాజురెడ్డి, తమ అనుచరులతో కుప్పంలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సమక్షంలో టిడిపిలో చేరారు. వైసీపీ అస్తవ్యస్త నిర్ణయాలతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దిగజారి పోయిందని టిడిపి అధికారంలోకి వస్తేనే రాష్ట్ర అభివద్ధి సాధ్యమని ఆలోచించి టిడిపిలో చేరమన్నారు. ఈసందర్భంగా దేవరాజులు నాయుడు, ఆంజినేయులు శెట్టి ఇరగమరెడ్డి, ఉమాశంకర్ రెడ్డిలతో పాటు పలువురు వైసీపీలో చేరినట్లు వారు తెలిపారు.

పిఆర్‌టియు రాష్ట్ర కార్యదర్శిగా జోగి గురుమూర్తి

ప్రజాశక్తి- కార్వేటినగరం: పిఆర్‌టియు రాష్ట్ర కార్యదర్శిగా కార్వేటినగరం గ్రామవాసి పాదిరికుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతికశాస్త్ర ఉపాధ్యాయులకు జోగి గురుమూర్తి నియమితులయ్యారు. ఈసందర్భంగా గురుమూర్తి మాట్లాడుతూ విజయవాడలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఈనియామకం జరిగిందన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పట్ల పరిష్కరించిడానికి కషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికలకు సహకరించిన పిఆర్‌టియు రాష్ట్రప్రధాన కార్యదర్శి గిరిప్రసాద్ రెడ్డికి కతజ్ఞతలు తెలియజేశారు. గురుమూర్తి ఎన్నికల పట్ల మండలంలో ఉపాధ్యాయులు,సంఘం నాయకులు వివిధ సంఘ నాయకులు వర్షం వ్యక్తం చేశారు.

పిఆర్‌టియు రాష్ట్ర కౌన్సిలర్‌గా శంకర్

ప్రజాశక్తి - రామకుప్పం: రామకుప్పం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ఎస్.శంకర్ పిఆర్‌టియు రాష్ట్ర కమిటీలో కౌన్సిలర్‌గా ఎన్నికయ్యాడు. శనివారం మండల వనరుల కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారి నారాయణ, మండల అధ్యక్షులు నందకుమార్, మండల ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, సంఘ నాయకులు లక్ష్మణ్, శివ తదితరులు శంకర్‌కు పూలమాలలు, శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన రాష్ట్ర కౌన్సిలర్ శంకర్ మాట్లాడుతూ తనపై ఇంకా బాధ్యత పెరిగిందని, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి తన వంతు కషి చేస్తానని తెలియజేశారు. రాష్ట్ర నాయకులు మిట్టా కష్ణయ్య, గిరిప్రసాద్, జిల్లా నాయకులు ప్రకాష్‌రెడ్డి, కన్నన్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

'పరమహంస యోగానంద'లో నూతన సంవత్సర వేడుకలు



ప్రజాశక్తి- శాంతిపురం: స్థానిక మండల పరిధిలోని శ్రీశ్రీ పరమహంస యోగానంద విద్యాలయంలో శనివారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిపారు. విద్యార్థులు వివిధ రాష్ట్రాలకు చెందిన వస్త్రధారణతో, రామాయణం మహాభారతంలోని పాత్రల వేషధారణలో విచ్చేసి సాంస్కతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు ప్రిన్సిపల్ ఆజాద్ హుస్సేన్ బహుమతులు ప్రధానం చేశారు.

నగరి: నగరి పట్టణంలో నారాయణ పాఠశాలలో శనివారం ముందస్తుగా ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఏజీఎం కిషోర్ ఈ నూతన ఆంగ్ల సంవత్సరంలో అందరూ ఆనందంగా కళకళలాడాలని కోరుకున్నారు. పాఠశాలలో విద్యార్థులతో కలిసి నూతన సంవత్సర కేకును కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. ప్రిన్సిపాల్ ఎంఎం కార్తీక్, ఆర్ఐ. కిరణ్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.